

సభకు హాజరైన అశేష జనవాహిని



బహిరంగ సభలో ప్రసంగిస్తున్న చంద్రబాబు

# కొత్తకోట సభలో అవీ ఇవీ

★ నన్నపనేని రాజకుమారి సుదీర్ఘ ప్రసంగం ఆకట్టుకొంది.

★ సినీనటుడు మల్లికార్జునరావు ప్రసంగించినంతసేపు నవ్వులు కురిశాయి.

★ చంద్రబాబు రాక ఆలస్యం అవడంతో మ్యాజిక్‌షో ఏర్పాటుచేశారు.

★ పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు, అభిమానులతో కొత్తకోట సభ ప్రాంగణం కిటకిటలాడింది.

★ మధ్యాహ్నం 12 గంటలకే వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలను ఇక్కడికి తరలించారు.

★ రాత్రి 7 గంటలకు చంద్రబాబు వచ్చారు. అప్పటివరకు జనం నిరీక్షించారు.

★ సభా ప్రాంగణంలో మహిళలే ఎక్కువ.

★ సభా ప్రాంగణం చాలక చాలామంది రోడ్లపైనే ఉండిపోయారు.

★ యువకులు ఎమ్మెల్యే గంటా పేరుతో ఉన్న టీషర్టులు ధరించారు.

★ దొండపూడి కార్యకర్తలు గుర్రాలను అధిరోహించి సభకు వచ్చారు.

★ సభా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన చంద్రబాబు బహుముఖ ప్రజ్ఞాశాలి బ్యానర్, కటౌట్లు ప్రజలను ఆకర్షించాయి.

★ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన వేదికను ప్రజలు ఆశ్చర్యంగా చూశారు.

★ మధ్యాహ్నం ఒంటి గంటకు తీసుకొచ్చారు. రాత్రి 7 గంటలైనా కనీసం మంచినీళ్లు ఇవ్వలేదంటూ మహిళలు నిర్వాహకుల్ని నిలదీశారు.

★ హైదరాబాదులో ఇద్దరు స్నేహితుల మధ్య జరిగిన విందు, పార్టీ సంభాషణ గురించి ఎమ్మెల్యే గంటా చెప్పడంతో చంద్రబాబు చిరునవ్వులు చిందించారు.

**-న్యూస్‌టుడే, రావికమతం**